


# కరపత్రం

SINCE 2014

ఆదివారం అక్టోబరు 19 2025 | సంపుటి : 2 | సంచిక : 16 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

### పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక



పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయనతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. 2లో ▶

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'..: అమిత్ షా

### రోడ్లు బాగు చేద్దామనుకుంటే రండి

### మజుందార్ షా పోస్ట్‌కు డికె సమాధానం



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. 2లో ▶




## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

### అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు

### మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు.

పేజి 2లో ▶

తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు.

## సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

### సీఎం రేవంత్‌రెడ్డి

- సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు.
- కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.
- అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు.
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని హితవు పలికారు.
- అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు.



హైదరాబాద్: పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. "కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి" అని సీఎం ఆదేశించారు.

## అమీన్ పీర్ దర్గా ఉర్సు

### మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

- ముఖ్యమంత్రిని కలిసిన దర్గా పీఠాధిపతి
- నవంబర్ 5 నుంచి 10 వరకు ఉర్సు ఉత్సవాలు
- ఏర్పాట్లపై సీఎం ఆరా, సహకారానికి ఆదేశం
- జాతీయ స్థాయిలో పేరొందిన మహోత్సవం
- దర్గా మేనేజర్, తదితరులు సీఎంను భేటీ



మిగతాది 2లో

## బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాలతో పాటు మావోయిస్టు పార్టీ కూడా మద్దతు
- ఎంజీబీఎస్, జూబ్లీ బస్టాండ్లలో బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు
- కాంగ్రెస్ జీవో జారీ చేసినా, బిల్లు కేంద్రం వద్ద పెండింగ్
- రిజర్వేషన్లపై కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం
- మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు, ఈటెల రాజేందర్ నిరసనలో భేటీ



మిగతాది 2లో

## బీసీ బంద్ ..

### దీపావళికి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు



మిగతాది 2లో

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. "తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉంది. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ..

పేజి 2లో ▶

కరపత్రం తెలుగు దిన పత్రిక
ఆదివారం అక్టోబరు 19 2025

# గాజా శాంతితో పాలస్తీనా ప్రభవించేనా

గాజాలో ఎట్టకేలకు శాంతివీచిక వీస్తోంది. హమాస్ చెరలో (బతికి) ఉన్న ఇజ్రాయెలీలు స్వగృహాలకు చేరుకున్నారు. ఇజ్రాయెలీ సైనిక దళాలు, వైమానిక సేన తమ పాశవిక దాడులను (ప్రస్తుతానికి) నిలిపివేశాయి. క్రూర ముట్టడిలో అల్లాడిపోయిన పాలస్తీనియన్లకు మళ్లీ ఆహారం, ఔషధాలు, ఇతర సహాయ సామగ్రి అందుబాటులోకి రావడం ఆరంభమయింది. ఈ శుభ పరిణామాలకు హర్షించని వివేకశీలురు ఈ ధరిత్రిపై ఎవరుంటారు? అయితే గాజాలో కాల్పుల విరమణ ఒక చిన్న ముందడుగు మాత్రమే అని సమస్త దేశాల ప్రజలకూ తెలుసు. సుస్థిర శాంతికి ఇంకా ఎన్నో అవరోధాలు ఉన్నాయి. కష్టసాధ్యమైన గమ్యమది. ఆ దిశగా ప్రస్థానం చాలా కఠినమైనది. ఈ వాస్తవమూ ప్రపంచ శాంతికాముకులు అందరికీ తెలుసు. గాజాకు శాంతి పునరాగమిస్తున్న వేళ, పాలస్తీనియన్లు%–యూదుల మధ్య ఘర్షణపై ముందుచూపుతో వ్యక్తం చేసిన భావాలు, అభిప్రాయాలు ఉన్న రెండు విశిష్ట పుస్తకాలను చదవడం తటస్థించింది. ఆ రెండూ 1980ల్లో ప్రచురితమయ్యాయి. విశాల దృక్పథంతో రాసిన పుస్తకాలవి. పాలస్తీనియన్ల–ఇజ్రాయెలీల ఘర్షణ గురించి నాలుగు దశాబ్దాలకు పూర్వం రచయితలు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితులకూ ఉపయుక్తమైనవి. వీటిలో మొదటిది దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు జో స్లోవో ఆత్మకథ. స్లోవో 1926లో లిథువేనియాలో జన్మించారు. 1930ల్లో యూరోప్‌లో యూదు వ్యతిరేక దమనకాండ తీవ్రమైనప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాకు వలసపోయి జోహాన్నెస్‌బర్గ్‌లో స్థిరపడింది. 1960ల్లో ప్రవాసానికి వెళ్లేదాకా స్లోవో ఆ నగరంలోనే నివసించారు. వర్ణ వివక్ష పాలన నుంచి విముక్తమైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివచ్చిన స్లోవో కొద్దికాలం నెల్సన్ మండేలా ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ మంత్రిగా పనిచేశారు. కేన్సర్ వ్యాధితో 1995లో మరణించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం చివరిదశలో ఆయన ఇటలీలో మిత్ర రాజ్యాల తరఫున పోరాడారు. యుద్ధం ముగిసిన తరువాత కూడా సైనికుడుగా యూరోప్‌లో కొంతకాలం ఉన్నారు. 1946లో సైనిక విధుల నుంచి విడుదలైన తరువాత దక్షిణాఫ్రికాకు తిరిగివస్తూ ఇజ్రాయెల్ వెళ్లారు. అక్కడ ఒక కిబ్బుట్జ్ (సామూహిక జీవన గ్రామం)ను సందర్శించారు. టెల్ అవీవ్‌కు సమీపంలో ఉన్న కిబ్బుట్జ్ సామ్యవాద సమాజ జీవనశైలికి ప్రతిబింబంగా ఉందని స్లోవో అభిప్రాయపడ్డారు. కిబ్బుట్జ్‌లోని ఈ వెలుగునేకాకుండా చీకటి పార్శ్వాన్ని కూడా ఆయన గుర్తించారు.

బైబిల్ ఆదేశాలలో ఒకటి ఆ కిబ్బుట్జ్ వాసుల ఆలోచనలను బాగా ప్రభావితం చేస్తోందని స్లోవో రాశారు. పాలస్తీనా భూమిని మళ్లీ స్వాధీనం చేసుకోవడమనేది ప్రతి యూదు మతస్థుడి కర్తవ్యంగా ఉండాలన్నదే ఆ ఆదేశం. ఇరవయో శతాబ్ది పరిస్థితుల్లో ఆ ఆదేశానికి అర్థమేమిటి? పాలస్తీనాలో ఐదు వేల సంవత్సరాలకు పైగా నివసిస్తున్న వారినందరినీ పారద్రోలి ఆ భూమిని యూదు రాజ్యంగా చేసుకోవడమే. అంతిమంగా జరిగింది కూడా ఇదే కదా.

నేను చదివిన రెండో పుస్తకం– One Earth, Four or Five Worlds : Reflections on Contemporary History- లో కూడా పాలస్తీనా సమస్య గురించి సంక్షిప్త అయితే ప్రభావదాయక వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ పుస్తక రచయిత మెక్సికన్ కవి, నోబెల్ పురస్కార గ్రహీత, మన దేశంలో మెక్సికో రాయబారిగా పనిచేసిన ఆక్టావియో పాజ్. ఉభయ అమెరికా ఖండాలు, పశ్చిమాసియా, భారత్ చరిత్ర, సంస్కృతులపై విలువైన వ్యాసాలు ఉన్న పుస్తకమది. 1960ల్లోను, 1970ల్లోను పాలస్తీనియన్ గెరిల్లాలు ఇజ్రాయెల్ క్రీడాకారులను వధించారు, ఇజ్రాయెల్ పౌర విమానాలను హైజాక్ చేశారు. పాలస్తీనియన్ స్వయం నిర్ణయాధికార హక్కు కోసం పోరాడుతున్న పీఎల్‌ఓ, ఇతర మిలిటెంట్ బృందాలు పాల్పడిన ఈ చర్యలను పాజ్ ఏ మాత్రం సమర్థించలేదు. ‘పాలస్తీనియన్లు అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఎటువంటి మినహాయింపు లేకుండా అసహ్యకరమైనవి. వారి విధానాల్లో మతోన్మాదం ఉన్నది. రాజీలేని మొండి వైఖరి లక్ష్యసాధనకు తోడ్పడుతుందా?’ అని ప్రశ్నిస్తూ ఆయన ఇంకా ఇలా వ్యాఖ్యానించారు: ‘అనుసరిస్తున్న పోరాట పద్ధతులు ఆమోదయోగ్యమైనవి కాకపోయినప్పటికీ స్వయం నిర్ణయాధికార హక్కుకై వారి డిమాండ్ పూర్తిగా న్యాయబద్ధమైనది’. ఈ పోరాటంలో ఎవరూ నిర్ణయాత్మక విజయాన్ని సాధించలేరు. యూదులు, పాలస్తీనియన్లు ఇరుగుపొరుగువారుగా ఉండి తీరక తప్పదు’ అని పాజ్ స్పష్టం చేశారు. పాజ్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న కాలంలో పాలస్తీనా సమస్యకు రెండు దేశాల పరిష్కారం సాధ్యమని ఎవరూ భావించలేదు. 1967లో తాము ఆక్రమించుకున్న ప్రాంతాన్ని వదిలివేసేందుకు ఇజ్రాయెల్ ససేమిరా అంగీకరించలేదు. 1967కు పూర్వపు సరిహద్దులతోనైనా ఇజ్రాయెల్‌ను గుర్తించేందుకు పీఎల్‌ఓ అంగీకరించడం లేదు. పాలస్తీనియన్ల, ఇజ్రాయెలీల మొండివైఖరి నీతిబాహ్యమైనది, ఆచరణ సాధ్యంకానిదని పాజ్ గర్హించారు. పాలస్తీనా సమస్యకు సైనిక పద్ధతుల్లో ఏ నాటికీ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు. సుస్థిర శాంతికి, సమన్యాయానికి ప్రాధాన్యమిచ్చే సూత్రబద్ధ రాజకీయ చర్చల ద్వారా మాత్రమే శాశ్వత పరిష్కారం లభించగలదని ఆయన అన్నారు. యూదులకు వలే పాలస్తీనియన్లకు కూడా మాతృదేశాన్ని కలిగి ఉండే హక్కు ఉందని పాజ్ కరాఖండీగా చెప్పారు.

పాలస్తీనియన్లు, యూదుల మధ్య ఎడతెగని ఘర్షణకు శాశ్వత పరిష్కారం ఏమిటి? తమ సొంత దేశంగా చెప్పుకోగల మాతృభూమిని ఇరువురూ పొందడం మాత్రమేనని పాజ్ నొక్కి చెప్పారు. ఇది సత్యం. ఆ మెక్సికన్ కవి ఈ నిజాన్ని వక్కాణించిన పది సంవత్సరాల తరువాత 1990వ దశకం ప్రథమార్థంలో పీఎల్‌ఓ, ఇజ్రాయెల్ ప్రభుత్వం ఓస్లో ఒప్పందాలపై సంతకం చేశాయి. ఇజ్రాయెల్ అస్తిత్వ హక్కును పీఎల్‌ఓ గుర్తించగా పాలస్తీనియన్లకు గాజా, వెస్ట్ బ్యాంక్‌లలోని నిర్దిష్ట ప్రాంతాలు భాగంగా ఉండే ఒక దేశం అవసరమని ఇజ్రాయెల్ అంగీకరించింది. గత మూడు దశాబ్దాల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయంగా, ఆర్థికంగా మరింత శక్తిమంతమైన రాజ్యంగా పరిణమించడంతో పాటు ప్రాదేశికంగా విస్తరించింది. పాలస్తీనియన్లకు ఓస్లో ఒప్పందాలు అభయమిచ్చిన సొంత దేశం అనేది వారికి ఒక స్వప్నంగానే మిగిలిపోయింది. ఆ స్వప్న సాకారానికి అడుగడుగునా ఆటంకాలే. మాతృభూమి విముక్తికై పాలస్తీనియన్ల సమస్త ప్రయత్నాలు నిరర్థకమయ్యాయి. శాంతివాది అయిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి యితజాక్ రాబిన్‌ను జియోనిస్ట్ ఉగ్రవాది ఒకడు హతమార్చడంతో ఒస్లో ఒప్పందాలకు మొదటి చావుదెబ్బ వాటిల్లింది. ఆ వెన్వెంటనే వెస్ట్ బ్యాంక్‌కు ఇజ్రాయెలీ యూదుల వలసలు వెల్లువెత్తాయి. వలస వచ్చి స్థిరపడిన యూదులు పాలస్తీనియన్ల భూమిని స్వాధీనం చేసుకున్నారు. వారి చట్టవిరుద్ధ చర్యలకు ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా సహాయపడింది, ప్రోత్సహించింది, ఇతరత్రా మద్దతునిచ్చింది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లు ఇరుగు పొరుగు ప్రాంతాలు కాకపోవడమనే భౌగోళిక వాస్తవం పాలస్తీనియన్ల సొంత దేశం ఆవిర్భావానికి పూర్తిగా ఆటంకమయింది. కొత్తగా ఏర్పాటైన యూదు కాలనీలు పాలస్తీనియన్ల ఇక్కట్లను మరింతగా బాధాకరం చేశాయి. యూదుల నివాస సముదాయాలు ప్రబలిపోవడంతో వెస్ట్ బ్యాంక్ రెండు విభిన్న ప్రాంతాలుగా మారిపోయింది. ఒకదానిలో యూదులు సకల సౌకర్యాలతో ఇజ్రాయెల్ సైన్య సంపూర్ణ సంరక్షణలో సుఖదాయక జీవనాన్ని కొనసాగిస్తుండగా రెండో ప్రాంతంలో పాలస్తీనియన్లు నిత్యం వేధింపులు, హింసాత్మక దాడులకు గురవుతూ అభద్రతలో కునారిల్లిపోతుండడం జరిగింది. ఫలితంగా ఒకనాడు వర్ణవివక్ష రాజ్యమేలిన దక్షిణాఫ్రికాకు వెస్ట్ బ్యాంక్ ప్రతిబింబమైపోయింది. ఈ పోలిక పూర్తిగా న్యాయబద్ధమైనది.

యూదులు, పాలస్తీనియన్ల మధ్య ఘర్షణపై జో స్లోవో ఆలోచనలు చాలా దూరదృష్టితో చేసినవి. 1980ల్లో ఆక్టావియో పాజ్ వ్యాఖ్యల్లో బహుశా, అంతకంటే ఎక్కువ ముందుచూపు ఉన్నది. పాజ్ ఇప్పుడు సజీవుడై ఉండి ఉంటే హమాస్ చర్యలను తప్పక ఖండించేవారు. గతంలో పాలస్తీనియన్ గెరిల్లా పోరాటకారుల పద్ధతుల కంటే హమాస్ అనుసరిస్తున్న పద్ధతులు చాలా ఉన్మాదపూరితమైనవని, అత్యంత అసహ్యకరమైనవని మరెవ్వరి కంటే ముందుగానే అంగీకరించి ఉండేవారనడంలో సందేహం లేదు. అయితే, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సైన్యం పాల్పడుతున్న క్రూర దాడులను ఏ మాత్రం సమర్థించలేనివని ఆయన నొక్కిచెప్పేవారు. సొంత దేశాన్ని సాధించుకునేందుకు పాలస్తీనియన్ల పోరాట న్యాయబద్ధతను కూడా అవి కొట్టివేయలేవు. పాజ్ తన పుస్తకంలో ఒకచోట ఇలా పేర్కొన్నారు: ‘ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో ఫ్రెంచ్ కవి ఆంద్రే బ్రెటన్ (1896–1966) ఒక వ్యాసంలో ‘ప్రపంచం యూదు ప్రజలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది’ అని రాశారు. ఇది చదివిన క్షణం నుంచీ బ్రెటన్ మాటలు నా మనసులో నిలిచిపోయాయి. నలభై సంవత్సరాల అనంతరం ఒక సందర్భంలో ‘ఇజ్రాయెల్ విధిగా పాలస్తీనియన్లకు నష్టపరిహారం చెల్లించవలసి ఉంది’ అని చెప్పాను. మరో నలభై సంవత్సరాల తరువాత ఇది రాస్తున్న నేను పాజ్ అభిప్రాయాలకు రెండు సవరణలు చేయదలిచాను. మొదటిది, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో యూదులకు వ్యతిరేకంగా జర్మన్ నాజీలు పాల్పడిన మారణహోమం (హోలోకాస్ట్)కు ప్రాయశ్చితంగా ప్రపంచ దేశాలన్నీ కాకుండా ముఖ్యంగా పశ్చిమ, తూర్పు యూరోపియన్ దేశాలు మాత్రమే యూదులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. రెండవది, (2025లో మరింత స్పష్టమయిన సత్యమిది) పాలస్తీనియన్లకు ఇజ్రాయెల్‌తో పాటు, ఆ యూదు రాజ్య విస్తరణవాద, వలసవాద విధానాలను పూర్తిగా సమర్థించిన, పోత్సహించిన బ్రిటన్, ఫ్రాన్స్, మరీ ముఖ్యంగా అమెరికా నష్టపరిహారం చెల్లించితీరాలి.

# అమీన్ పీర్ దర్గా ఉర్సు

## మహోత్సవాలకు సీఎంకు ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు.

జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని, ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్, తదితరులు ఉన్నారు

# బీసీ బంద్ ..

## దీపావళికి వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్: బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జూబ్లీ బస్ స్టేషన్‌లో బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. మరోవైపు దీపావళి పండుగతో పాటు వారాంతపు సెలవులు ఉండడంతో వివిధ జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్ స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీలైనంత త్వరగా బస్సులను ప్రారంభించాలని కోరుతున్నారు. కుటుంబ సభ్యులు, చిన్నారులు, వయోవృద్ధులతో గంటల తరబడి బస్ స్టేషన్‌లో వేచి ఉన్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు ప్రధాన బస్టాండ్ ఎంజీబీఎస్‌లోనూ ప్రయాణికులు బస్సులు లేక పడిగాపులు కాస్తున్నారు.

కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, విజయవాడ, ఖమ్మం, సిద్దిపేట, సూర్యాపేట, నల్గొండ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు బస్సులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఇదే అదనుగా క్యాబ్ డ్రైవర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. దీంతో ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో గంటల కొద్దీ నిరీక్షిస్తున్నారు.

## తల్లిదండ్రులను పట్టించుకోకపోతే ఉద్యోగుల జీతంలో కోత విధిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తా. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం” అని సీఎం అన్నారు.

హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన కార్యక్రమంలో గ్రూప్–2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. “శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బందు వర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదు.

తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ. 3కోట్లు తీసుకుని గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ. 3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుంది” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## అమెరికాలో రోడ్డుప్రమాదం.. మంచిర్యాలకు చెందిన తల్లి కుమార్తె మృతి



మంచిర్యాల నేరవిభాగం: అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని మంచిర్యాలకు చెందిన తల్లి, కుమార్తె మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీకి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు పి.విఘ్నేష్‌కు.. స్రవంతి, తేజస్వి ఇద్దరు కుమార్తెలు. ఇద్దరికీ వివాహాలు జరగ్గా.. వీరు అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేష్‌తో పాటు ఆయన భార్య రమాదేవి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ జన్మదినం సందర్భంగా విఘ్నేష్‌తో పాటు రమాదేవి, తేజస్వి కారులో వెళ్లారు. శనివారం ఉదయం తిరుగు ప్రయాణంలో వారు ప్రయాణిస్తున్న కారును టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో రమాదేవి(55), తేజస్వి(30)మృతి చెందగా, మిగతా కుటుంబ సభ్యులు గాయపడినట్టు సమాచారం.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

మొదటిపేజీ తరువాయి

జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# గతాన్ని మరచి మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధునాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది. ప్రతి ఏటా రూ.5వేలకోట్ల మేర జీఎస్టీ వసూలు అవుతుందని వెల్లడించారు.

## కొత్త ముసుగులో ‘జంగల్‌రాజ్’..: అమిత్ షా

మొదటిపేజీ తరువాయి

కొత్త ముసుగు ధరించిన ‘జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)’గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు.

ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. “ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు” అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్ లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

“గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని ‘ఏఐ’ హబ్‌గా మార్చాలనుకుంటున్నాం” అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కోసం రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ బంద్ శనివారం విజయవంతమైంది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎంలతో పాటు మావోయిస్ట్ పార్టీ కూడా మద్దతు పలికాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ ప్రత్యేక జీవో జారీ చేసినప్పటికీ, ఈ బిల్లు చట్టబద్ధత కోసం కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉంది. తెలంగాణలో బిల్లు పాసైనా కేంద్రం ఆమోదించకపోవడంతో చట్టబద్ధత లేకుండా పోయిందని బీసీ జేఏసీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

నగరంలో నిరసనలు, ప్రయాణికులకు ఇబ్బందులు

హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ (మహాత్మా గాంధీ బస్ స్టేషన్) వద్ద తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బంద్‌లో పాల్గొన్నారు. బీసీ బంద్ నేపథ్యంలో జూబ్లీ బస్టాండ్‌తో సహా పలు ప్రాంతాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులు నిలిచిపోయాయి. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు ఉండటంతో బస్టాండ్‌లో బస్సులు నిలిచిపోవడం వల్ల ప్రయాణికులు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకిటీ శ్రీహరి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఇతర నాయకులు నిరసన చేపట్టారు. రాజ్యాంగంలో జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు బీజేపీని డిమాండ్ చేశారు. బీసీ బంద్‌కు బీజేపీ మద్దతు ఇస్తూనే కేంద్రంలో వెనుకడుగు వేస్తుందని వారు ఆరోపించారు.

అంబర్‌పేటలో కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ర్యాలీలో నడుస్తుండగా హనుమంతరావు క్రిందపడిపోగా, కార్యకర్తలు పైకి లేపారు. అంబర్‌పేట చౌరస్తాలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, బంద్ విజయవంతమైందని, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించారని, రిజర్వేషన్ కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి ఉన్నంతగా ఏ పార్టీకి లేదని తెలిపారు.

### బీజేపీ ఆరోపణలు, సవాళ్లు

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, బీసీల రిజర్వేషన్ అంశంలో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. బీసీలు 52 శాతం ఉంటే కాంగ్రెస్ పార్టీ 42 శాతం అని కాకి లెక్కలు చెబుతోందన్నారు. “నేను చెప్పేది అబద్ధం అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా” అని ఆయన సవాల్ విసిరారు. ప్రాంతీయ పార్టీలు ఒకే కుటుంబానికి చెందిన వారికే పదవులు ఇస్తాయన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు స్థానం దక్కలేదని, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారని తెలిపారు.

### రాష్ట్రవ్యాప్తంగా బంద్

ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో బీసీ జేఏసీ చేపట్టిన బంద్ విజయవంతమైంది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలు బంద్‌లో పాల్గొన్నాయి. కరీంనగర్ జిల్లా జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో, సికింద్రాబాద్‌లో మంత్రి కొండా సురేఖ మద్దతుతో బంద్ జరిగింది.

# దీపావళి పండుగ సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18**
ఆకర్షణీయ విద్యుత్ కాంతులు, పూల అలంకరణలతో కనువిందు చేసేలా శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణంలో శరవేగంగా ఏర్పాట్లు.19న ధన త్రయోదశి, 20న నరక చతుర్దశి, దీపావళి పండుగ
అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ (పురాణం) ప్రవచనములు
దీపావళి వేడుకల్లో పాల్గొననున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
దీపావళి పర్వదిన మహోత్సవానికి కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం శరవేగంగా ముస్తాబవుతుంది. శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల కొలువుదీరిన మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దీపావళి పండుగ కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో ఈనెల 19 నుండి 21 వరకు జరిగే దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రతతో, అంగరంగవైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సమస్త భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయ ప్రాంగణం ఆకట్టుకునే విద్యుద్దీపాల అలంకరణల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు. దీపావళి పర్వదిన మహోత్సవ వేడుకల్లో భాగంగా 19వ తేదీ ఆదివారం రోజున ధన త్రయోదశి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు అమ్మవార్లకు నానాలతో పూజ, పుష్పాభిషేకం, రాత్రి 7.30 గంటల నుండి అమ్మవార్లకు మహాభిషేకం, మంగళ ద్రవ్యాభిషేకం , 20 తేదీ సోమవారం రోజున నరక చతుర్దశి, దీపావళి పండుగ సందర్భంగా ఉదయం 8 గంటలకు అమ్మవార్లకు మహాహారతి, ఉదయం 9 గంటలకు లక్ష్మి కుబేర హోమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు



ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**భక్తులకు కొంగుబంగారం కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు**

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులనే భక్తుల విశ్వాసం. శ్రీ మహాశక్తి దేవాలయంలో ఇటీవల జరిగిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కనివిని ఎరగని రీతిలో అంగరంగ వైభవంగా , లక్షలాది భక్తుల రాక సందడితో కన్నుల పండుగగా కొనసాగాయి. అలాగే దీపావళి పర్వదిన వేడుకల్లో శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాలక్ష్మి దర్శనం శుభం, లక్ష్మీప్రదం అయినందున సమస్త హిందూ బంధువులందరూ దీపావళి పర్వదిన మహోత్సవ పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

**అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు కార్తీక మాసంలో శ్రీ శివ వైభవ ప్రవచనములు.**

పవిత్ర కార్తీక మాస పంచపర్వాలలో అక్టోబర్ 31 నుండి నవంబర్ 6 వరకు ప్రతి రోజు సాయంత్రం 6 .30 నుండీ పౌరాణిక ప్రవర, ప్రవచన చక్రవర్తి, వేదమూర్తులు శ్రీ మల్లాది చంద్రకర శాస్త్రి ప్రియశిష్యులు బ్రహ్మశ్రీ డా. గర్రెపల్లి మహేశ్వర శర్మ చే మహాశక్తి దేవాలయంలో శ్రీ శివ వైభవం (పురాణం) పై ప్రవచనములు జరగనున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులు కాగరని కోరారు.

## బిసిల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ

– రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 18:**
బిసిల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కపట ప్రేమ చూపిస్తున్నాయని రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖని చౌరస్తా వద్ద నిర్వహించిన తెలంగాణ బీసీ బంద్ లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగంలో అవకాశాలు పెరగాలని, బీసీ కుల గణన నిర్వహించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆముదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేదెందుకు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆముదానికి గవర్నర్ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా గతంలో స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు 23 శాతానికి బిఆర్ఎస్ పార్టీ దక్కించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## కోరా జాన్సన్, ఎ.ఎన్.సి లలో ఘనంగా దీపావళి వేడుకలు.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18**
కోర జాన్సన్ ఏ ఎన్ సి పాటశాలల్లో విద్యార్థులతో ఘనంగా దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.దీపావళి పండుగని పురస్కరించుకొని పాటశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి ముందుగా లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమకి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. విద్యార్థిని ,విద్యార్థులు దీపావళి ప్రత్యేకతని తెలిపే నాటికలని,పాటలను ఉపన్యాసాలని ప్రదర్శించారు. దీనిలో బాగంగా యాజమాన్యం చిన్నరులతో దీపాలని వెలిగించి టపాసులతో పాటశాల ప్రాంగణాన్ని కోలాహలంగా తీర్చి దిద్దారు. పాటశాల చైర్మన్ డైరెక్టర్లు మట్లాడుతు దీపావళి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని లక్ష్మి దేవిని ఆరాధించే పండుగగని అంధరు ఎంతో సంతోషంగా జరుపుకొని లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందాలని విద్యార్థులకి తల్లితండ్రులకి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు. బోధన , బోధనేతర సిబ్బంధికి మిటాయిలు అంధించి దీపావళి శుభకాంక్షలు తెలియజేసారు.

## విద్యా ప్రమాణాల పెంపు కోసం శిక్షణ.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18**
కరీంనగర్లోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ హై స్కూల్కి విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి , అభివృద్ధి పరచడానికి విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయచితుల లక్ష్మణరావు రావడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల అకడమిక్ స్టాండర్డ్సను గమనించి, వారికి తగిన విధంగా గ్రేడింగ్ ఇచ్చారు. ప్రతి విద్యార్థిలోని సామర్థ్యాలను గుర్తించి వాటిని వెలికి తీయడానికి, వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఎలా శిక్షణ ఇవ్వాలో ఆచార్యులకు మార్గదర్శనం చేశారు.
అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, మరియు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం



అనుసరించాల్సిన పద్ధతులపై ఎల్ పి ఎల్, హెచ్ పి ఎల్ గురించి ఉపాధ్యాయులకు విలువైన సూచనలు అందించారు. పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి మాట్లాడుతూ అయచితుల లక్ష్మణరావు సూచనలను పాటించి విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కోసం కృషి చేస్తాము అని తెలిపారు.రాబోయే రెండు నెలల తర్వాత లక్ష్మణరావు మళ్లీ పాఠశాలకి విచ్చేసి, గ్రేడింగ్ ప్రక్రియను పరిశీలించి మరిన్ని మార్గదర్శకాలు అందించేందుకు అంగీకరించారు.వారి పరిశీలనలని , సూచనలను అమలు చేస్తాము అని ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, మేచినేని దేవేందర్ రావు, ఎలగందుల సత్యనారాయణ, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, గోలి పూర్ణ చందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకులాదేవి తెలిపారు.

## అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు


– రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 18:**
అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటున్నదని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం నగరంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంఖు స్థాపన చేశారు. జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ. 197.5 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలా ఫలకం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు గనుల కోసం సారవంతమైన భూములను త్యాగం చేసిన జనగామ ప్రాంతాన్ని సింగరేణి సంస్థ నిర్లక్ష్యం చేయడంతో అభివృద్ధిలో వెనుక పడి పోయిందని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చు ట్టామని అన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన జనగామ త్రిలింగ రాజ రాజేశ్వర స్వామి ఆలయ%శీ% శిధిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో గతంలో ఉన్న విధంగా పునర్నిర్మించి తీరతానని అన్నారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి తాను చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి సుమారు పది కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధికి మంజూరు



చేసినప్పటికీ పురావస్తు శాఖ ద్వారా పనులు జరగవల్సిఉన్నందున కొంత జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఆలయాన్ని చేరుకోవడానికి ఉన్న మూడు మార్గాలను వెడల్పు చేయడానికి గ్రామస్తులు సహకరించాలని అన్నారు. గుళ్ళ జనగామ గా పేరున్న గ్రామానికి మునుపటి ఖ్యాతి తీసుకువస్తానని అన్నారు. ఆ తరువాత ఇందిరానగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ. 193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికివాడగా పేరున్న ఇందిరా నగర్ లో తాము చేపట్టిన అభివృద్ధి పనులతో సకల వసతులు సమకూరి అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి కొనసాగుతున్నదని అన్నారు. అనంతరం మాతంగి కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో భవానీ నగర్, విజయ్ నగర్ తదితర ప్రాంతాల్లో ట్రాన్స్ ఫర్ డ్యూటి నిధులు రూ. 181.75 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శిలా ఫలకం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ దీపం కింద చీకటిగా ఉన్న మాతంగి కాలనీ, ఖాజిపల్లి ప్రాంతాలకు కొత్త వెలుగులు తీసుకువచ్చామని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ఈ ప్రాంతంలో రోడ్డు వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి అరికట్టగలిగామని అన్నారు. రెండేళ్ల కాలంలో ఈ డివిజన్ లో నాలుగు కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. డివిజన్ ప్రజల అభ్యర్థన మేరకు మరో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మరో వారం రోజుల్లో ఈ డివిజన్ లో పాద యాత్ర చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్య తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణ శ్రీ మాట్లాడుతూ చేపట్టిన అభివృద్ధి పనులను ఎంఎల్ఎ ఆదేశాల మేరకు వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కూడా నగర పాలక సంస్థకు సహకరించి ఇంటిని శుభ్రంగా ఉంచుకున్న రీతి లోనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఇ గురువీర, ఇఇలు రామన్, శివానంద్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ధాతు శ్రీనివాస్, ముస్తాఫా, బాల రాజ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎంప్లాయ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో జన్మదిన వేడుకలు




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18**
కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ ఆర్డీవో కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ నేతృత్వంలో నిర్వహించగా, వివిధ శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొని ఆర్డీవో మహేశ్వర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ
మహేశ్వర్ పరిపాలనలో నిబద్ధత, నిజాయితీకి ప్రతీక అనీ ,ఆయన నాయకత్వం ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తోందనీ ,ప్రజా సమస్యల పరిష్కారంలో అనునిత్యం శ్రమిస్తూ, ఉద్యోగ సంఘాలకు వెన్నుముకగా నిలుస్తున్న అధికారి నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు.
జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీచరణ్ మాట్లాడుతూ
ఆర్డీవో సహకారం, మార్గదర్శనం వల్ల కార్యాలయ వాతావరణం సానుకూలంగా మారి,ఉద్యోగుల ఉత్సాహం మరింత పెరిగింది అని పేర్కొన్నారు.
ఆర్డీవో కే. మహేశ్వర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగులు ప్రజాసేవలో అంకితభావంతో కొనసాగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో టీఎన్జీవో, టీజీవో నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.
కార్యక్రమంలో సరస్వతి, సబిత, నరేందర్, సుధాకర్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, టీజీవో జిల్లా కార్యదర్శి అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, ఇరమల్ల శారద, బారి శ్రీనివాస్, రాజేశ్వరరావు, జగన్ గౌడ్, గిరిధర్ రావు, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ రాజ్యాంగ బద్ధంగా చట్ట సభలల్లో చట్ట భద్రత కల్పించాలని

- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెల్దుర్తి మండల కేంద్రంలో బందును విజయవంతం చేసిన
- బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు





**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట క్టోబర్ 18**
మేమెంత మాకంతా నినాదాలతో మార్మోగిన నినాదాలతో మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రం స్థానిక ఆటో స్టాండ్ నుండి హనుమాన్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా నిర్వహించి బందులు నిర్వహించిన వెల్దుర్తి మండల టిబందులు నిర్వహించిన వెల్దుర్తి మండల బిఆర్ఎస్ కార్యకర్తలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలు సంయుక్తంగా కలిసి బీసీ లను మోసం చేస్తూ పనికిరాని ఆర్డినెన్సు జీవోలను సృష్టిస్తూ అయోమయాన్ని సృష్టిస్తున్నాయని వారు ఆరోపించారుతెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు ఈ బందు మద్దతు ఇవ్వడం చూసి జనాలు నివ్వరపోతున్నారు..
ప్రధానమంత్రి మోడీ దగ్గరికి అఖిలపక్షాన్ని తీసుకెళ్లకుండా కుటీల నీచమైన రాజకీయం చేయడం జరుగుతుందని మీకు బీసీలపై ప్రేమ ఉంటే మీరు ఇచ్చిన హామీ కామారెడ్డి డిక్లరేషన్ వెంటనే అమలుపరచి మీ ఢిల్లీ పెద్దలను అఖిలపక్షాన్ని ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్లి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించే బాధ్యత తీసుకోవాలని. తీసుకోవాలని8 మంది కాంగ్రెస్ ఎంపీలు 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు పార్లమెంటులో ఈ అంశం మీదమాట్లాడలేకపోతున్నారు.
ఇంకా ఎన్ని రోజులు ఈ నాటకాలు ఇంకా ఎన్ని రోజులు ఇలా ప్రజలను మోసపరితంగా మోసపరితంగావంచిస్తూ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడతారని బి ఆర్ ఎస్ కార్యకర్తలను ప్రతికముకంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని వారు తెలియజేశారు ఇకనైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వంలో పరిపాలన సాగిస్తున్నటువంటి కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ వెల్దుర్తి మాజీ సర్పంచ్ వెన్నవరం మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ శెట్టిపల్లి పడి గే నర్సింలు జగ్గా అశోక్ గౌడ్ చల్ల మహేష్ యాదవ్ బబ్బూరు సత్యనారాయణ గౌడ్, ప్రతాప్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# బీసీలకు 42% రిజర్వేషన్ల ప్రకటన చేసేంతవరకు ఉద్యమం ఉగ్రూతలు చేస్తాం

- వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 18**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శనివారం నాడు బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటనను తిరస్కరించడంతో బిసి బంధు మేరకు స్వచ్ఛందంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని పాఠశాలలు కళాశాల దుకాణాల సముదాయము స్వచ్ఛందంగా బందును పాటించారు ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలను అనుగదొక్కే ప్రయత్నంలోనే అగ్రవర్ణ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు కేవలం అగ్రభారంగా నాయకులు ఐదు శాతం ఉంటే బీసీ నాయకులు 65% ఉన్నారని అలాంటి బీసీ నాయకులకు కేవలం 42 % రిజర్వేషన్లను ప్రకటించడంతో అగ్రవర్గ నాయకుడు సుప్రీం కోర్టులో కేసు పెట్టడంతో బిసి రిజర్వేషన్ల ను ఆపివేయడం ఎంతవరకు సమంజసమని ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నాటక పూర్వకమైనదని తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఓరవలేకనే కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలనపై లేనిపోని ఆరోపణలను చేయడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ప్రస్తుతం బీసీలకు 42% ప్రకటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ల విషయంలో వెనుకంజ వేయడం జరుగుతుందని బీసీలకు కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించిన వరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు మిత్ర పక్షాల నాయకులను ప్రతిపక్ష నాయకులను కలుపుకొని తెలంగాణ రాష్ట్రం ఉద్యమంతోనే ఏర్పాటు అయిందని అలాంటి ఉద్యమాన్ని బీసీ నాయకులు ఏకం అయి 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినంతవరకు పోరాటం సాగించడం జరుగుతుందని బీసీలకు 42 శాతం సానుకూలంగా రిజర్వేషన్లను స్పందించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అన్ని విధాలుగా ఆయన సహకారాలు ఉన్నాయని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రంలో మంచి పేరు వస్తుందని సహృద్దేశంతోనే బిజెపి కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ సరైన సమయంలో స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తేనే బీసీలు అభివృద్ధి చెందుతారని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఫిషర్మెన్ తలారి మల్లేశం నాలా చెరువు శేఖగౌడ్ చెరువు కిష్టా గౌడ్ అందుగులపల్లి శ్రీనివాస్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ముక్తా బాయ్ జగ్గా శంకర్ గౌడ్ పోతరాజు కుమార్ అవుసుల మల్లేశం చారి నాలా చెరువు దుర్గ గౌడ్ వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# బీసీలను మోసం చేస్తున్న బిజెపి బంద్ లో పాల్గొనడం సిగ్గుచేటు

- 42 శాతం రిజర్వేషన్ల ను తొమ్మిదో షెడ్యూల్లో ఎందుకు చేర్చడం లేదు
- సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 18**
రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ కు బిల్లు పంపి 6 నెలలు గడుస్తున్నా బిల్లును ఆమోదించకపోవడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీసీలను మోసం చేసింది ముమ్మాటికి బిజెపి పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా మీదుగా అట్లాగే గాంధీ చౌరస్తా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శీలం అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు బీసీ బిల్లు ఆమోదించకుండా దొంగే దొంగ దొంగ అని అరిచినట్లు బీసీల పట్ల ముసలి కన్నీరు కారుస్తుందన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు పై హైకోర్టులో స్టే రావడం, సుప్రీంకోర్టులో కూడా నిరాశ గురి కావడం బలహీన వర్గాలను నిరాశపరచిందని ఆందోళన వ్యక్తం చేశారు 42 శాతం బీసీ బిల్లుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర బీజేపీ సర్కార్ స్పందించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్కు పంపి మూడు నెలలు గడిచినా కూడా ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడంతో బీసీ రిజర్వేషన్ల బిల్లు జీవో నెంబర్ 9 ద్వారా అమలు చేయడానికి ప్రయత్నం చేసి అది నిలబడకుండా పోయిందని దీనికి పూర్తి బాధ్యత కేంద్ర బిజెపి ప్రభుత్వం వహించాలన్నారు
ఇప్పటికైనా తెలంగాణలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.
లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్,వడ్లూరి కిషోర్ కుమార్,కన్నం సదానందం, సిరికొండ పోచయ్య, సల్ల కుమార్, గిరవేణి రాజు, ఎం కిరణ్, సిరికొండ మదనయ్య, సల్ల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ సేవలాంటిదే...

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 18**
వైద్య చికిత్స విధానంలో ఫిజియోథెరపీ అనేది ఒక గొప్ప సేవలాంటిదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలం నాగేపల్లి (బేగంపేట ఎక్స్‌రోడ్) లో బాణాల అరుణ్ ఏర్పాటు చేసిన అంజనీ ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందించే సేవలను అడిగి తెలుసుకుని నిర్వాహకుడిని అభినందించారు. వివిధ రోగాలను నయం చేయడానికి వైద్యుడి సేవలు ఎలా పొందుతామో అదే రీతిలో పక్షపాతం, ప్రమాదాల్లో అంగవైకల్యం పొందిన వారికి ఫిజియోథెరపీ సేవలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి నిత్యం తమ వంతుగా వైద్యచికిత్స సేవలు అందించి వారిని సాదారణ వ్యక్తిలా మార్చడంతో ఫిజియోథెరపిస్ట్ ఎంతగానో కృషి చేస్తారని కొనియాడారు.

# నిస్సహాయ దివ్యాంగునికి వీల్ చైర్ అందజేసిన భరోసా స్వచ్ఛంద సంస్థ



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 18:**
విలేజ్ రామగుండం లోని నిస్సహాయ దివ్యాంగుడైన బింగి సాధన్ కు పల్లికొండ రాజేష్ సూచన మేరకు శ్రీ సీతారామ సేవా సమితి సభ్యురాలు ముల్కల వైష్ణవి వారి అత్తయ్య జ్ఞాపకార్థం భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పల్లికొండ రాజేష్ చేతుల మీదుగా వీల్ చైర్ అందజేశారు. పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ బింగి సాదన్ నిస్సహాయ పరిస్థితిని తను సొంతంగా నడవలేని వైనాన్ని భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి తెలియజేసిన సందర్భంలో వెంటనే స్పందించిన నిర్వాహకురాలు నసీమ దాత శ్రీ సీతారామ సేవా సమితి సభ్యురాలు వైష్ణవి సహకారంతో అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థంగా వీల్ చైర్ అందజేయడం దివ్యాంగుని మనసులో ఉత్సాహాన్ని నింపుతున్నదని వీల్ చైర్ అందజేయడం, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడమేనని, ఇంత మంచి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ సీతారామ సేవా సమితి సభ్యురాలు ముల్కల వైష్ణవి, భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ సీత రామ సేవా సమితి సభ్యులు వైష్ణవి పట్ల ఆ దేవుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని ఇంత మంచి కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన ధర్మాజీ సాయికిరణ్, బట్టారి ప్రణయ్, ఎర్రమళ్ళ రమేష్, బింగి నరేష్, బింగి రవి,పల్లికొండ రాజేందర్, పల్లికొండ నిఖిల్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ జి ఎఫ్ ఐ సెలక్షన్ లో ఉత్తమ ప్రతిభ చాటిన తేజస్ టీమ్.




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 18**
69వ ఎస్ జి ఎఫ్ ఐ అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ జోనల్ స్థాయిలో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థి బి. అభి ఎంపిక అవ్వడం జరిగింది.విద్యార్థులు చదువు తో పాటు ఆటల్లో కూడా చురుకుగా పాల్గొనాలని అలాగే జోనల్ స్థాయి కి ఎంపికైన అభి , క్రికెట్ కోచ్ నరేన్ ను తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు అభినందించడం జరిగింది.

# నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం దౌల్తాబాద్‌లో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ బంద్‌విజయవంతంగా నిర్వహించిన

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి





**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట అక్టోబర్ 18**
కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన 42% రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో ఈ బంద్‌ను నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఉద్యమానికి వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపడం గర్వకారణమని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీల హక్కులను హరిస్తూ, చట్టబద్ధత ఇవ్వకుండా అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుబట్టారు.కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు ఉండదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారి ఆశయ సాధనలో సీఎం రేవంత్ రెడ్డి గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో పక్షపాత వైఖరి అవలంబిస్తున్నాయని, బీసీల సంక్షేమం పట్ల నిజమైన చిత్తశుద్ధి లేనివని విమర్శించారు.బీసీ హక్కుల సాధనలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని, బీసీ సమాజానికి న్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు.

# కామ్రేడ్ బూడిద సాయిలు కు ఘనమైన నివాళి...

**కరపత్రం ప్రతినిధి మంథని అక్టోబర్ 18**



మంథని మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన మంథని మున్సిపల్ కార్మికుడు బూడిద సాయిలు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది ఆయన భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించిన కార్మిక ప్రజాసంఘాల నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ కెవిపిస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరెంకల సురేష్త దితరులు పాల్గొన్నారు.